www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 13 జనవరి 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



పంట పొలాల్లో గ్యాస్‌లీక్

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడి-43వ బావి నుంచి తాటిపాక జిసిఎస్‌కు సహజవాయు నిక్షేపాలు తరలి స్తున్న పైపులైన్‌కు మామిడికుదురు సమీపంలో పంట పొలాల్లో శుక్రవారం లీకేజ్ ఏర్పడింది. రెండు గంటల పాటు నీటితో కూడిన సహజవాయువు ఎగజిమ్మింది. రైతు కుసుమ శివకుమార్ నగరంలో జిఏస్ అధికారులకు సమాచారం అందించారు. వారు వచ్చి లీకేజ్ అదుపుచేశారు. రెండు ఏళ్ల క్రితమే ఉత్పత్తులు నిలిపివేయబడిన ప్రమాదం లేదని వారు తెలిపారు. తరచూ లీకేజీలు ఏర్పడుతున్నా సంబంధిత అధికారులు తీరు పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



గ్యాస్‌పైప్ లైన్ లీకేజీ అయినప్రాంతం

ఓటుతో ప్రజాస్వామ్య పరిరక్షణ

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని ప్రజాస్వామ్య వ్యవస్థలు అంచలంచెలుగా ఏర్పాటుకు మూలమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తో ఓటరు జాబితాల సవరణ అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత వారంలో జాబితా సవరణ పై జరిగిన ప్రగతిని ఆయన వివరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024 కార్యక్రమం ద్వారా నాణ్యత, కచ్చితత్వంతో కూడిన ఓటరు జాబితాల రూప కల్పనకు రాజకీయ పార్టీల సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతివారం జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఓటరు జాబితా సవరణకు సంబంధించి మార్పులు, చేర్పులు, తొలగింపు, అభ్యంతరాలు కొరకు అందిన దరఖాస్తులు పరిష్కార ప్రగతిని వివరించడం జరుగుతోందన్నారు. 2024 ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా. తుది జాబితా ప్రచురణకి సవరించిన షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్స్ అభ్యంతరాలు పరిష్కారం కోసం అన్ని పారామీటర్లలో ఓటరు జాబితా తనిఖీ నిర్వహించి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించి 2024 జనవరి 22న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నాలుగు సంవత్సరాలు ఒకే చోట పనిచేసిన ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని ఆదేశించిన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచనలను పరిగణనలోకి తీసుకుని ఫిర్యాదులు నిబంధన మేరకు పరిష్కరించడం జరుగుతోందన్నారు. ప్రజా ప్రతినిధులు సందేహాలను ఈ సందర్భంగా ఆయన నివృత్తి చేశారు. వికలాంగ ఓటర్లను, వంద సంవత్సరాలు పైబడిన ఓటర్లను గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్య తను గుర్తించి జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఓటర్ల జాబితాల్లో తప్పులకు సంబంధించిన అందిన అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన నిర్వహించి లోపాలు ఉంటే సరి చేయడం జరుగు తోందన్నారు. కచ్చితత్వంతో కూడిన ఓటరు జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు తమ వంతు సహాయ, సహకారా లు అందించాలన్నారు. ఓటింగ్ శాతం పెంపే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు యువ ఓటర్ల సంఖ్యను పెంచేందుకు కళాశాల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించి ఓటింగ్ శాతాన్ని పెంచామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు,, బిజెపి తరఫున దూలం రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు సిపిఎం కారెం వెంకటేశ్వరరావు, బిఎస్‌పి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వం ధ్యేయం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమనిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపె విశ్వరూప్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలో తూర్పులంక, గోడి, రెల్లిగడ్డ గ్రామాల్లో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలను ఎంపీ చింతా అనురాధ, మంత్రి పినిపే విశ్వరూప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రధాన రోడ్లన్నీ చాలా వరకు పూర్తి చేశామన్నారు. ఈనెల 19నన విజయవాడ స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ ను పురస్కరించుకొని పలు కార్యక్రమాలను వివిధ స్థాయిలో ఈనెల 18వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. విగ్రహం ఆవిష్కరణ నేపథ్యంలో ముందస్తుగా సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల స్థాయిల్లో జరిగిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో పౌరులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారన్నారు. రాజ్యాంగ గంలోని రాజ్యాంగ పీఠిక ఉపోద్ఘాతంతో ప్రతిజ్ఞ చేస్తూ ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారన్నారు. ఈనెల 19న అంబేద్కర్ అభిమానులు విజయవాడ విచ్చేసి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ చింతా అనురాధ మాట్లాడుతూ త్వరలో అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గానికి వాటర్ గ్రేడ్ పథకం ద్వారా తాగునీరు సరఫరా కానున్నదని చిట్ట చివరి గ్రామాలకు సవ్యంగా సరఫరా అయ్యే రీతిలో సిఎస్ఆర్ నిధులను వినియోగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఓఎన్‌జిసి ద్వారా స్థానిక ప్రజానీకం అవసరాలను తీర్చడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఓఎన్జిసి కాకినాడ వారు సిఎస్ఆర్ నిధులైన రూ.25 కోట్లతో పేరూరు-ఓ డలరేవు రోడ్డు నిర్మాణానికి చర్యలు కొనసాగుతున్న అన్నారు. మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ తొలుతుగా మండల పరిధిలో తూర్పు తలంకలో ఓవర్ హెడ్ ట్యాంక్ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. తదుపరి రెల్లిగడ్డలో ఆర్‌డికె, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని వారు ప్రారంభించారు. అదే గ్రామంలో కమ్యూనిటీ హాలుకు భూమి పూజ చేశారు. గోడిలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శంకు స్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, జెడ్‌పిటిసి సభ్యుడు కె.గౌతమి తదితరులు పాల్గొన్నారు.



రెల్లిగడ్డలో హెల్త్ క్లినిక్ సెంటర్ ప్రారంభిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతాఅనురాధ

రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ప్రజాశక్తి-మండపేట

ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు. ఈ నెల 20న మండపేటలో జరగనున్న రా కదలిరా సభ ఏర్పాటు సన్నాహక సమావేశం టిడిపి, జనసేన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎలు వేగుళ్ల జోగేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ పేరుకే అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశ పెట్టిందని సిఎం జగన్ రాజ్యాంగ విరుద్ధంగా సొంత బడ్జెట్ పెట్టుకొని అసెంబ్లీని అవమానించే విధంగా బడ్జెట్ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారం ఖర్చులు పెడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధోగతి పాలైందన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గనకు ఒఎంబి, వేజెస్ మీన్స్, కార్పొరేట్ బారోయింగ్ తదితర విషయాలపై అవగాహన లేకుండానే అప్పు రూ.4.5 లక్షల కోట్లు అని అంటున్నారన్నారని కానీ ఈ ప్రభుత్వం దిగిపోయే సమయానికి రూ.13 లక్షల కోట్ల అప్పు అవుతుందన్నారు. టిడిపి, జనసేన కూటమి ఏకమై ఆరు రకాల హామీలతో మినీ మేనిఫెస్టో తయారు చేసామని త్వరలోనే జనసేన సూచించిన మరో నాలుగు హామీలతో పూర్తి మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. చంద్రబాబు రా కదలిరా సభలకు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. అదేవిధంగా మండపేటలో జరగబోయే కార్యక్రమం మునుపటి సభలకంటే భారీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సభను టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు శ్రమించి భారీ జనసేకరణ చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి సుబ్రమణ్యం, మాజీ ఎంఎల్ఎలు నల్లమిల్లి రామకష్ణారెడ్డి, వనమాడి కొండబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.'రాకదలి రా' బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఎల్‌ఏ వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న మండపేట పట్టణంలో 'రా కదలిరా' బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఆర్థిక మంత్రి యనమలరామకృష్ణుడు

గ్రామాల అభివృద్ధికి 'సిఎస్ఆర్' నిధులు రూ.70లక్షలు

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి, తుమ్మలపల్లి నివాసాల వద్ద 60 కేఎల్ సామర్థ్యం కలిగిన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణానికి రూ. 70 లక్షల ఆర్థిక సహాయాన్ని కాకినాడ ఓఎన్‌జిసి అందించింది. శుక్రవారం రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ సమక్షంలో గోడి, తుమ్మలపలి గ్రామ పంచాయతీలలో శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. మంత్రి పినిపే విశ్వరూప్, అమలాపురం ఎంపీ చింతా అనురాధ, ఓ ఎన్ జి సి ఇడి-(హెచ్ డి ఎస్) పి.సురేష్ బాబు. కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి తుమ్మలపల్లి నివాస ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందించడానికి ఒఎన్‌జిసి సి ఎఎస్ ఆర్ ఫండ్ చొరవ కింద ఈ నిధులు అందించబడ్డాయి. ఇది ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయడానికి ప్రభుత్వ 'వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్'కు అనుగుణంగా ఉంది. ఒఎన్ జి సి ప్రభుత్వం యొక్క లాభాపేక్షలేని సొసైటీ 'కనెక్ట్ టు ఆంధ్ర' ద్వారా రూ.70 లక్షల సాయాన్ని అందించింది. దీనిని గోడి,తుమ్మలపలిలో వరుసగా 60 కేఎల్ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణానికి సమానంగా విభజించారు. ఇది పైపుల ద్వారా త్రాగడానికి ఉపయోగపడే విధంగా దోహదపడుతుంది. గ్రామాల్లో ప్రతి ఇంటికి నీరు అందిస్తున్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'జయహో బిసి'

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


ఎన్.కొత్తపల్లిలో శుక్రవారం టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు డాక్టర్ గుత్తుల శ్రీనివాస్ అధ్యక్షతన జయహో బిసి సదస్సును నిర్వహించారు. మాజీ ఎంఎల్ఎ అమలాపురం నియోజకవర్గం టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ టిడిపికి బిసిలంతా అండగా ఉండాలన్నారు. సమావేశంలో సర్పంచ్ లు చిక్కం పెదబాబు, నల్లా బాబండి, పార్టీ రాష్ట్ర పరిశీలకులు ముదునూరి మురళి కష్ణంరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' సామాజిక తనిఖీ ప్రజా వేదిక

ప్రజాశక్తి-ఆలమూరు

మండల కేంద్రమైన ఆలమూరులో ఉపాధి హామీ కార్యాలయం నందు శుక్రవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. 2022-2023 సంవత్సరానికిగాను మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో జరిగిన 674 పనులకుగాను రూ.5.29 కోట్లు కూలీల మస్తర్లకు ఉపయోగించినట్లు, అలాగే ప్రభుత్వ భవన నిర్మాణాలకు సంబంధించి రూ.2.35 కోట్లు ఖర్చుపెట్టినట్లు మొత్తం రూ.7.64 కోట్లుఉపాధి హామీ పనులపై ఖర్చు చేసిన వివరాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అధికారులు వెల్లడించారు. పంచాయతీల వారీగా డిఆర్‌పిలు వెల్లడించిన వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. పీడీ ఎస్.మధుసూదన్, ఎపిడి కె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పిండి వంటలు వండుతూ.. తలపై కుర్చీలతో నిరసన

32వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె



రామచంద్రపురం మెయిన్ రోడ్డు పై పిండి వంటలు చేస్తున్న అంగన్‌వాడీలు



మండపేటలో కంచాలు కొడుతూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధన కోసం గత 32 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్‌వాడీల కొనసాగుతోంది. శుక్రవారం జిల్లాలో అంగన్‌వాడీలు పలు విధాలుగా నిరసన తెలిపారు. **అమలాపురం** స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ వద్ద 24 గంటల దీక్షను శుక్రవారం అమలాపురం ప్రాజెక్టు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా 24 గంటల దీక్షను సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ వేణి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, అమలాపురం ప్రాజెక్టు కార్యదర్శి బేబీ గంగా రత్నం దీక్షా శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంగన్‌వాడీ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. డిమాండ్లు పరిష్కారం జరిగే వరకూ ఈ సమ్మె కొనసాగుతుందని అన్నారు ఇప్పటికైనా జగన్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేకుంటే ఉద్యమం మరింత ఉదతం చేయడానికిి సిద్ధపడతామని హెచ్చరిక చేశారు.కార్యక్రమంలో అంగన్ వాడి జిల్లా కోశాధికారి అమూల్య, దైవ కప, ఎం.వెంకటలక్ష్మి, కె.పరిపూర్ణ, పెచ్చెట్టి దుర్గమ్మ, ఈతకోట వరలక్ష్మి, టి రామ సీత, టి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్ వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిల్చుని, తలపై కుర్చీలతో విన్నుత రీతిలో నిరసన తెలిపారు. **రామచంద్రపురం** నిరవధిక సమ్మెలో రామచంద్రపురం, కె.గంగవరం మండలాలకు చెందిన సుమారు నాలుగు వందలు మంది అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని మహిళలంతా మెయిన్ రోడ్లపై పిండి వంటలు తయారు చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని అంగన్‌వాడీ వర్కర్ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, అంగన్‌వాడీ వర్కర్ల కార్యదర్శి ఎం.దుర్గమ్మ, వరలక్ష్మి, జహీరా, దేవి తదితరులు సమ్మెను ఉద్దేశించి ప్రసంగించారు. చర్చలు సఫలం కాకపోతే సమ్మెను మరింతకాలం కొనసాగిస్తామని సందర్భంగా వారు తెలిపారు. **మండపేట** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలుగరిటలతో కంచాల వాయిస్తూ నత్యాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం పలువురు అంగన్‌వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుండా ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అంగన్వాడీ కేంద్రాలు తెరిచేది లేదన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు.వర్కర్లతో సమానంగా మినీ వర్కర్లకు వేతనాలు పెంచాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. బీమా అమలు చేయాలి. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలన్నారు. ఆయిల్, కందిపప్పు, క్వాంటిటీ పెంచాలి. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు సూపర్‌వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని టిఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘు రామరాజు పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్ష, కార్యదర్శులు జయ లక్ష్మీ, దుర్గా మల్లేశ్వరిల ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్‌వాడీ వర్కర్ల దీక్షా శిబిరాన్ని రఘురామ రాజు బృందం సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను టిడిపి మ్యానిఫెస్టోలో చేర్చి కార్మిక సమస్యలన్నీ పరిష్కరించే విధంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తా మని హామీనిచ్చారు. అంగన్‌వాడీలకు మాజి ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, కుసుమ సూర్యా మోహనరావు, సబ్బతి ఫణిశ్వరరావు టేకుముడి లక్ష్మణరావు సంఘీభావం తెలిపారు.అనంతరం శిబిరంలో అంగన్ వాడి లు తమకు గౌరవ వేతనం వద్దు, కనీస వేతనం కావాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. నిరసనలో సెక్టార్ లీడర్ ధనలక్ష్మి, జి.శ్రీదేవి, వి. తలుపులమ్మ, ఎన్.విజయకుమారి, కె.సత్యవతి, సుబ్బలక్ష్మి, హైమావతి, జి. మంగాయమ్మ, విజయ రత్న కుమారి, అంజనీ దేవి తదితరులు పాల్గొన్నారు.



మామిడికుదురు లో మోకాళ్లపై నిల్చుని, తలపై కుర్చీ లతో అంగన్‌వాడీల నిరసన



అమలాపురంలో అంగన్‌వాడీల నిరాహారదీక్ష, మద్దతు తెలిపిన ప్రజాసంఘాల నాయకులు



ముమ్మిడివరంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన టిఎన్‌టియుసి రఘురామరాజు బృందం

'పిఎంపి 'ఆధ్వర్యంలో యల్లాప్రగడ జయంతి

ప్రజాశక్తి-మండపేట

ఎన్నో రకాల దివ్యౌషధాలను ప్రపంచానికి పరిచయం చేసిన మహాను భావుడు యల్లాప్రగడ సుబ్బారావు జయంతిని పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ మాట్లాడుతూ జీవితమంతా దివ్యౌషధాల అన్వేషణకు పాటు పడి ప్రపంచానికి ఎన్నో ఔషధాలు అందించారన్నారు. ఆయన కషి ఫలితమే టెట్రాసైక్లిన్ అన్నారు. కార్యక్రమంలో పిఎంపి ప్రధాన కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ, మండపూడి చంద్రశేఖర్, జోగ సత్యనారాయణ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



యల్లాప్రగడ చిత్రపటం వద్ద నివాళులు



పంపిణీ చేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి విప్పర్తి వేణుగోపాల్

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి, జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. మాచవరానికి చెందిన బొంతు రామకృష్ణ కు రూ.3.50 లక్షలు, చిరుతపూడి వాసి లంక మరియమ్మకు రూ.60 వేలు, వాకలగరువు కు ఒక చెందిన నౌండ్రు శివశంకర్ కుటుంబాలకు రూ.2 లక్షలు సియం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి, జెడ్ పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపిపి నాగరాజు, పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ డి.సత్యమోహన్, పికె.రావు, ఎన్.ప్రశాంత్, కోట బేబీరాణి, చప్పిడి రాజు, వాకపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘంక్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ముద్రించిన ఉద్యమ క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం కార్యాలయంలో ఆవిష్కరించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతంరం వ్యవసాయ కార్మికులు పేదలు రైతులు కౌలు రైతులు కార్మికులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో వ్యవసాయ కార్మిక సంఘం చేస్తున్న కృషిని అభినందించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహణ కోసం 2011 నుంచి ప్రతి సంవత్సరం ఉద్యమ క్యాలెండర్‌ను ముద్రిస్తున్నామన్నారు. అప్పటి నుంచి యాడ్స్ రూపంలో ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందిస్తున్న మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ లో మరిన్ని పోరాటాలకు జిల్లా కమిటి రూపకల్పన చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇసుకపట్ల మంగాదేవి, తాడి శ్రీరామూర్తి, పాము బాలయ్య, బి వెంకట్రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె శంకర్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నేరాలు ఘోరాలు

మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

యానాం ఏటిగట్టు మీదుగా మద్యం బాటిల్స్‌ను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను కోట గ్రామం వద్ద అరెస్టు చేసినట్లు కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా తెలిపారు. వారి వద్ద నుంచి తొమ్మిది యానాం మద్యం బాటిల్స్‌ను సీజ్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రామచంద్రపురం సిఐ పి.దొర రాజు మాట్లాడుతూ సంక్రాంతి పండగల్లో ఎవరైనా కోడిపందేలు, పేకాటలు, గుండాట, అశ్లీల నత్యాలు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

118 కోడి కత్తుల స్వాధీనం

ప్రజాశక్తి - వాగలు

మండలంలో మీనా నగరం గ్రామానికి చెందిన ఆకుతూరి సుబ్బారావు నుంచి 118 కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు నిర్వహించకుండా తనిఖీలు చేపట్టామని ఎస్ఐ సి.హెచ్.రమేష్ తెలిపారు. ఈ తనిఖీల్లో కోడికత్తులను కలిగి ఉన్న సుబ్బారావును అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని కాండ్రేగుల గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కాండ్రేగుల గ్రామానికి చెందిన మేకల కార్తీక్ (30) అతని ఇద్దరు స్నేహితులతో కలిసి కుందేళ్లను వేటాడేందుకు గురువారం అర్ధరాత్రి వెళ్లారు. ఈ క్రమంలో అక్కడ అడవి పందులను పట్టుకునేందుకు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి మేకల కార్తీక్ అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో కార్తీక్‌తో వచ్చిన ఇద్దరు స్నేహితులు అక్కడి నుంచి పారిపోయారు. గుర్తు తెలియని వ్యక్తులు కార్తీక్ మృతదేహాన్ని చెరువులో పడేసి ఉబలేకి పోయే విధంగా పూడ్చి వేశారు. ఈ కేసు లో నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్ఐ తెలిపారు.

మద్యం సీసాలు, సారా స్వాధీనం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎస్ఇబి అధికారులు శుక్రవారం ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల్లో దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున మద్యం బాటిళ్ళు, సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ పి.అశోక్ మాట్లాడుతూ ఏలేశ్వరంలో 20 లీటర్ల సారాతో ఒక మహిళను, పెద్దనాపల్లి, నెల్లిపూడి గ్రామంలో 20 బాటిళ్లు 180 ఎంఎల్ మద్యం బాటిళ్లను సాధనం చేసుకుని ఇద్దరిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ బి.శ్రీనివాసరావు, సిబ్బంది కృష్ణార్జున, వెంకన్న దొర, దొరబాబు, రాంబాబు రాజు, రామకృష్ణ ఉన్నారు.

నూరుశాతం వరి నాట్లకు సహకరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలో నూరు శాతం వరి నాట్లు పూర్తయ్యేలా రైతులకు సహాయ సహకారాలు అందించాలని మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఇనుకొండ వీర విష్ణు చక్రం అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వ్యవసాయ శాఖ ఎడిఎ నల్లి దైవకుమార్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంటలకు సరిపోయినన్ని ఎరువులు రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. నానో యూరియా వినియోగం, ఉపయోగాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ప్రతి గ్రామంలో టీకాలు వేయించాలన్నారు. ఎఒ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ధాన్యం అమ్మిన రైతులందరికీ ఇకెవైసి పూర్తి చేయాలన్నారు. ఉద్యాన శాఖ అధికారి చిలకమ్మ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎన్‌జప్రసాద్, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ఇటీవల రామవరం శివారు రంగవల్లి నగర్‌లో 7 గుడిసెలు అగ్నికి ఆహుతైన సంఘటనలో బాధితులకు శుక్రవారం రాష్ట్ర క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ జాన్ వెస్లీ ప్రమాద బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాద బాధితులకు వైసిపి అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో బాధితులకు ఇళ్లు కట్టించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జార్జిబాబు, హిజ్ మినిస్ట్రీస్ అధినేత సురేంద్ర, శ్రీనివాస్, సుదర్శన్, జిమ్మి కార్టర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమం ద్వారా విడుదలైన రూ. 80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు శుక్రవారం ప్రారంభించారు. గతంలో వేట్లపాలెంలో చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై సిఎం వైఎస్.జగన్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి రూ.80 లక్షల నిధులను విడుదల చేసినట్లు దొరబాబు తెలిపారు. వాటితో గ్రామంలో పలుచోట్ల రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులను చేపట్టారు. వాటిని దొరబాబు ప్రారంభించారు. దొరబాబుకు ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు ఆధ్వర్యంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి దొరబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలోనే గ్రామాలన్ని విధాల అభివద్ధి సాధించినట్టు చెప్పారు. పేదల గుండెచప్పుడు తెలిసిన నాయకుడిగా సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రామాభివద్ధికి, పేద, మధ్య తరగతి ప్రజల అభివద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గోలి బాపిరాజు, నాయకులు తలారి దొరబాబు, మలకల సూరిబాబు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం అవగాహనా సదస్సులు నిర్వహించారు.

కాట్రేనికోన సంక్రాంతి సందర్భంగా గుండాట, పేకాట, కోడిపందేలు వంటి వైపు వెళ్లకుండా ప్రజలు సాంప్రదాయ క్రీడల్లో పాల్గొనాలని ముమ్మిడివరం సి ఐ కొండయ్య సూచించారు. ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందేలు నివారించేందుకు తహశీల్దార్, పశుసంవర్ధక శాఖ, సామాజిక కార్యకర్తతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పందాలు వల్ల కలిగే అనర్థాలను కమిటీ ద్వారా ప్రజలకు తెలియ చేస్తున్నామని, గ్రామాల్లో మైకులు ద్వారా ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కోడి పందాలు జరిగే ప్రాంతాలను శుక్రవారం పరిశీలించి,పందాల నిర్వాహకులకు నోటీసులు అందజేసి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ యస్.నాగేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్రేయపురం** తాడిపూడి-లొల్ల గ్రామాల్లో సంక్రాంతి పండగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండాట జూదం కోడిపందాలు వంటి కార్యక్రమాలకు పాల్పడకుండా సాంప్రదాయ గా సంక్రాంతి జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో లొల్ల. తాడిపూడి గ్రామ సర్పంచులు తదితరులుపాల్గొన్నారు. **ఆలమూరు** మండలంలోని మడికి గ్రామ సచివాలయం వద్ద స్థానికులకు ని ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్, తహశీల్దార్ ఐపి.శెట్టి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా కోడి పందాల బరులు ఏర్పాటు చేస్తే సమాచారం అందించాలని, మండలంలో కోడపందాల నిర్వహణ జరగకుండా సంబంధిత రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, పశు సమవర్ధక శాఖ, స్థానిక సంస్థలు, సచివాలయ వ్యవస్థ ద్వారా సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల పశు వైద్యులు డి.వినోద్ కుమార్, సమత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కొండే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మండలంలో కోడిపందేల నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అమలాపురం రూరల్ సిఐ వీరబాబు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు 66 బైండోవర్ కేసులు నమోదు చేశారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దంటూ హెచ్చరించే కరపత్రాలను సిఐ వీరబాబు, ఎస్ఐ వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బంది పంపిణీ చేశారు. అలాగే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, డిటి సుబ్రహ్మణ్యం ,ఆర్ఐ ఎంవి.రమణలు లు విఆర్‌ఒలతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో ఎక్కడ కోడిపందేలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని ఆదేశించారు.



కోడిపందేలు నిర్వహించొద్దంటూ కరపత్రాల పంపిణీ చేస్తున్న సిఐ వీరబాబు, ఎస్ఐ వెంకటేశ్వరరావు.



కాట్రేనికోన మండలం గెద్దనపల్లి గ్రామంలో కోడిపందేల నిర్వాహకులతో మాట్లాడుతున్న పోలీసులు

వైసిపి విజయానికి సమిష్టిగా పనిచేయాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

వచ్చే ఎన్నికల్లో వైసిపి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. వైసిపి కార్యాలయంలో కాజులూరు మండల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ ఈ సమావేశంలో పాల్గొన్నారు. నియోజవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాజులూరు గ్రామ వైస్ ప్రెసిడెంట్ దండంగి చిన్నారావు, వంగా రంగా యాళ్ల నరసింహమూర్తి, పంచాయతీ వార్డ్ మెంబర్స్ చొల్లంగి ధనరాజు, కట్టా సత్యనారాయణ కాద నాగరాజు , సోసిటీ డైరెక్టర్ సలాది నానాజీ , కడలి సత్తిబాబు పసలపూడి లోవరాజు తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో తామంతా సూర్య ప్రకాష్ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



సమావేశంలో పాల్గొన్న పిల్లి బోస్, పిల్లి సూర్య ప్రకాష్

చోడవరంలో ' జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి -రామచంద్రపురం

పేదల పాలిట వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎంపిపి అంబటి భవాని అన్నారు. శుక్రవారం చోడవరం గ్రామ సచివాలయంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేదూరి సంతోషమ్మ, మాలపాడు సర్పంచ్ నేమాల సజన ప్రియాంక, ఎంపీటీసీ సాదే సుభద్రమ్మ, వైట్ల అన్నపూర్ణ గ్రామ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. . కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. 352 మంది చికిత్స కు హాజరయ్యారు. డాక్టర్ అలేఖ్య ,డాక్టర్ బి సౌమ్య, డాక్టర్ జి సుశీల పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి భవాని

18న 'రామచంద్రపురం' మండల బడ్జెట్ సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మండల కార్యాలయంలో ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఒ కీర్తి స్పందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ఈ బడ్జెట్ సమావేశానికి అందరూ ఎంపిటిసిలు జెడ్‌పిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పని సరిగా హాజరు కావాలని ఎంపిడిఒ విజ్ఞప్తిచేశారు.

అధికారులతో ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో శుక్రవారం ఎంపిడిఒ బి.కష్ణమోహన్ పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి కులగణన సర్వే నిర్వహణకు అందరూ సిద్ధం కావాలన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు పంపిణీ, జిజిఎంపి పనులు, హౌసింగ్, ప్రాధాన్యతా భవనాలు, సామాజిక సమతా సంకల్ప సభకు ఈ నెల 19న విజయవాడ వెళ్ళే వారి వివరాలు సిద్ధం చేయడం తదితర అంశాలపై చర్చించారు. గ్రామాల్లో కోడి పందేలు జరగకుండా పోలీస్, రెవెన్యూ సహకారంతో చర్యలు చేపట్టాలన్నారు.. సమావేశంలో ఎఒ బి.లక్ష్మణ రావు, ఎఇ సుబ్బా రావు, ఎంఇఒ-2 ఏడుకొండలు, ఇఒపిఆర్‌డి సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ కోరారు.మండలంలోని ఆయా జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉల్లాసంగా జరుగుతున్నాయి. పోటీలను శుక్రవారం సర్పంచ్ రాజ్ కుమార్ సందర్శించి కబడ్డీ, క్రికెట, వాలీబాల్ పోటోలను ప్రారంభించారు. క్రీడాకారులను పీడీ కామన మధుసూదనరావు పరిచయం చేశారు. **ఆలమూరు** ఆడుదాం ఆంధ్రా మండల స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, తహశీల్దార్ ఐపి.శెట్టి తదితరులు ప్రారంభించారు. ఎఒ రామ స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



భీమనపల్లిలో క్రీడాకారులతో సర్పంచ్‌రాజ్‌కుమార్

ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం పలు చోట్ల సంబరాలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద, కళాశాలల్లో ఈ సంబరాలు అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సాంప్రదాయ వేషధారణలు, డూడూబసవన్నలు, రంగవల్లులు, భోగిమంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అమలాపురం తెలుగు సాంప్రదాయాలు అన్ని సంక్రాంతి పండగలో ప్రతిబింబిస్తాయని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సంక్రాంతి సంబరాలు స్థానిక కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించా రు. రంగవల్లులు గొబ్బిల్లు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కలెక్టరేట్ పరిపాలనాధికారి కాశీ విశ్వేశ్వర రావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **అంబాజీపేట** మహిళలు ముగ్గులతో తమ మేధస్సును పెంపొందించేందుకు దోహదపడతాయని వాకలగరువు సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు (దొరబాబు) అన్నారు. బుల్లియ్య కాలనీ ఎంపిపి స్కూల్ ప్రాంగణంలో విప్రో కంపెనీ సౌజన్యంతో సంతూర్ రంగోలి సంబరాలలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. జేతలకు ప్రథమ బహుమతి సూట్ కేస్, ద్వితీయ బహుమతి కిచెన్ కుక్కర్ సెట్, తతీయ బహుమతి హాట్ బాక్స్ సెట్ లు బహుమతులు అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేశారు కార్యక్రమంలో విప్రో కంపెనీ ఎఎస్ ఎం.కె. వెంకటేశ్వరరావు, జెఎసివి టివివి.సూర్యనారాయణ, ఐఎస్‌ఆర్. కె.ఆనందకుమార్, ఎంపిటిసి సభ్యుడు వాకపల్లి కాశీ విశ్వనాథం, గోగు శ్రీరామమూర్తి, కడపి సుబ్రహ్మణ్యం, వాకపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** అమలాపురం స్థానిక శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గులు పోటీలు, గొబ్బిమ్మలు, భోగిమంటలు, గంగిరెద్దులు, ఎద్దుల బండ్లు సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కతిక కార్యక్రమాలు, ఆటపాటలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా గడిపారు.పోటీలో గెలుపొందిన విజేతల కు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్‌ఎన్.నరసింహారావు, ప్రిన్సిపాల్ కె.మనోహర్, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** నియోజక వర్గంలోని చోడవరం గ్రామం లో సంక్రాంతి ముందస్తు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ౣ రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపుర** మండలంలో అంగర శ్రీ సిద్ధార్థ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. కళాశాల ఛైర్మన్ డాక్టర్ వి.దివ్యశేఖర్, కరస్పాండెంట్ వి.రాజా, ప్రిన్సిపల్ పి.రమణ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డాక్టర్‌ఎంజిఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజుల ముందే సంక్రాంతి సంబరాలు మరియు రంగ వల్లుల ముగ్గుల పోటీలు నిర్వహించారు ప్రిన్సిపల్ డా.ఎస్ ప్రభాకర్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు



వాకలగురువులో బుల్లియ్య కాలనీ స్కూల్ వద్ద విప్రో కంపెనీ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు



ముమ్మిడివరంలో ముగ్గులపోటలవిజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం



మాట్లాడుతున్న విజయ్ కుమార్

పేదరిక విముక్తే ధ్యేయంగా పాదయాత్ర

ప్రజాశక్తి-కాట్రేనికోన

పేదరిక విముక్తి ధ్యేయంగా పాదయాత్ర చేస్తున్నట్లు రిటైర్డ్ ఐఎఎస్ విజయ్ కుమార్ పేర్కొన్నారు.పేదలు హుందాగా జీవించాలి, ఆత్మ గౌరవంతో బతకాలి అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యతా విజయపథం పాదయాత్రను తిరుపతి జిల్లా తడ నుంచి ప్రారంభించి నేటికి 2400 కిమీ. పూర్తి చేసుకుని శుక్రవారం జిల్లాలో కాట్రేనికోన గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా కాట్రేనికోనలో విజయ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్లా నరసింహ మూర్తి, కాశి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని ఆశయసాధనకు కృషి

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివేకానందుని ఆశయసాధనకు కృషి చేయాలన్నారు.

అమలాపురం స్థానిక ఎర్ర వంతెన వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి మంత్రి పినిపే విశ్వరూప్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విజేతలకు జ్ఞాపికలు, బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, మున్సిపల్ కమిషనర్ వివిపి నాయుడు తదితరులు పాల్గొన్నారు. **మండపేట**స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. **అమలాపురం రూరల్** విజయవాడ ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో భాగంగా అమలాపురం మండలం ఇందుపల్లి గ్రామ సర్పంచ్ చొల్లంగి శివాలిని అప్పాజీకి సంఘమిత్ర 2024 జాతీయ ప్రతిభ పురస్కారం అందజేశారు. రాష్ట్ర తెలుగు,సాంస్కతిక భాషా చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఒక మహిళా సర్పంచ్ హోదాలో ఉండి సామాజిక సేవ చేస్తున్న శివాలని అప్పాజీని సన్మానించడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంల మరో ముఖ్య అతిథి ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ ప్రముఖ వక్త షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** జాతీయ సేవా పథకంలో భాగంగా బిబిఎ విభాగం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డివివి.సత్యనారాయణ విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** జిల్లా కార్యాలయాల ప్రాంగణం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియం హాలు నందు నెహ్రూ యువ కేంద్రం (కాకినాడ) పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ముమ్మిడివరం)మరియు చైతన్య వాలంటరీ ఆర్గనైజషన్ (అయినవిల్లి)సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పీపుల్ సర్వీస్ ఆర్గనైజెషన్ గౌరవ అధ్యక్షుడు టి నాగరాజా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిఎస్‌పి విష్ణు స్వరూప్, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వరరావు ఎన్ఎస్.మూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు నాట్ర వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం మండలం ఇందుపల్లి సర్పంచ్ శివాలినీకి సంఘమిత్ర జాతీయ ప్రతిభ పురస్కారం అందజేస్తున్న ప్రముఖులు

యానాం వార్తలు

ఘనంగా యువజన దినోత్సవం

ప్రజాశక్తి-పిఠాపురం

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో నవచైతన్య జూనియర్ కళాశాల యువత శుక్రవారం యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మిత్రమండలి అధ్యక్షులు తోట శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభ శ్రీచక్రధర్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు వెన్నపు చక్రధరరావు, వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మణరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మిత్రమండలి గౌరవాధ్యక్షుడు సోషల్ వెల్ఫేర్ విశ్రాంత డిడి అప్పారావు వివేకానందుని జీవిత విశేషాలను యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఊటుకూరు కేశవరావు, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ పి.వేణు తదితరులు పాల్గొన్నారు.



పేరూరులో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ తదితరులు

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం పేరూరు సచివాలయం -3 పరిధిలో జిజిఎంపి,15 వ ఆర్థిక సంఘ నిధులతో అల్లవరం వెళ్లే రహదారి పరిధిలో సిసి రోడ్డు పనులను ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, సర్పంచ్ దాసరి అరుణడేవిడ్ శుక్రవారం కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ, స్థానిక ఎంపిటిసి సభ్యులు దొంగ ఆంజనేయులు, చోళ్లంగి సుబ్బారామ్, వైసిపి నాయకులు యిల్ల ఏడుకొండలు, కార్యక్రర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయమని మండల వైసిపి కో ఆర్డినేటర్ తమ్మన శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎఎంసి ఛైర్మన్ యనమదల నాగేశ్వరరావు, సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ, స్మతివనం విజయవాడలో ఈ నెల 19న ప్రారంభిస్తున్న సందర్భంగా సామాజిక సమతా సంకల్పానికి సంఘీభావంగా ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంతకాల సేకరణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఉప సర్పంచ్ దొండపాటి చంటి, సొసైటీ డైరెక్టర్ అడబాల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వల్లూరు గ్రామంలో శుక్రవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి లీలా కృష్ణతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి జనసేన, టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్‌ఎ వేగుళ్ళ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని విమర్శించారు. జనసేన పార్టీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.